తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
05 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

### కొండమల్లేపల్లి ఖాజా తేలికపాటి వర్షానికే

## జలమయమైన జాతీయ రహదారి

### చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 4 (జనంసాక్షి):**
నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడిచే రోడ్డు వెంట చినుకు పడితే చెరువును తపిస్తోందని వర్షం నీళ్లు డ్రైనేజీలలో వెళ్లకుండా రోడ్ల వెంట వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొండమల్లేపల్లి పట్టణంలో సోమవారం కురిసిన తేలికపాటి వర్షానికే దేవరకొండ రోడ్ జాతీయ రహదారి వెంట వర్షం నీళ్లు భారీగా నిలిచిపోవడంతో రోడ్ వెంట ఇంటి యజమానులు, వాహనదారులు, ప్రయాణికులు, రోడ్ల వెంట ఉన్న వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారిపై నీళ్లు నిలవడం వల్ల రాకపోకలు కొద్ది సేపు స్తంభించి పోయాయి. వర్షాల కారణంగా రోడ్లపై నీళ్లు నిలుస్తున్నాయని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని వాహనదారులు వాపోతున్నారు. వర్షపు నీరు నిలిచిపోవడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ రోడ్ల వెంట కాలువలు మూసుకుపోవడం, డ్రైనేజీ వ్యవస్థ పనిచేయకపోవడం, రోడ్ల నిర్మాణ లోపాలు, తగినంత నీటి పారుదల వ్యవస్థ లేకపోవడం వంటివి ప్రధాన కారణాలు అని వర్షపు నీటి వల్ల కలిగే ఇబ్బందులను తగ్గించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ రహదారి వెంట వర్షపు నీళ్ల సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు. వెంటనే స్థానిక అధికారులు చొరవచూపి వర్షపు నీళ్ల సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు పట్టణ కోరుతున్నారు.





## మత్స్యకారుల కుటుంబంలో విషాదం..

### చెరువులో పడి అన్నదమ్ములు మృతి..

### మృతదేహాలను తీసిన ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు..

**చింతకాని, ఆగష్టు 04 (జనంసాక్షి)**
మత్స్యకారులు చేపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు చెరువులు పడి మృతి చెందిన ఘటన మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం చింతకాని మండలం నాగలవంచ గ్రామానికి చెందిన కంభం నాగేశ్వరరావు (62 )సంవత్సరాలు కంభం సత్యం (58) సంవత్సరాలు ఇద్దరు అన్నదమ్ములు నాగులవంచ రెడ్డి చెరువును వేలం పాటలో దక్కించుకున్నారు. చేపల పెంపకం చేపట్టి ప్రతిరోజు చెరువు కాపలాకి వెళ్లేవారు. ప్రతిరోజు లాగే ఆదివారం ఉదయాన్నే వెళ్లారని సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువు కట్టపై వారి అన్నదమ్ముల యొక్క ద్విచక్ర వాహనం దుస్తులు చెప్పులు కనిపించాయని తెలిపారు. అన్నదమ్ములు ఇద్దరు చెరువులోకి దిగారు అనుకొని ఎటు చూసినా కనిపించకపోవడంతో ఏమైనా ప్రమాదం జరిగిందేమోనని ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. దీంతో చింతకాని ఎస్సై షేక్ నాగుల మీరా ఆధ్వర్యంలో రాత్రి నుండి ఉదయం వరకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలో ఒక దింపి గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో మృతదేహాలు లభ్యమైనట్లు ఎస్సై షేక్ నాగుల మీరా తెలిపారు. మృతదేహాలను బయటకు తీసి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



### గోవిందపురం ఎల్ గ్రామంలో

## ధార్మిక సభ విజయవంతం

### మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా

**ఖమ్మం (జనంసాక్షి)**
ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో గోవిందపురం ఎల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ధార్మిక సభ విజయవంతం అయిందని మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు గ్రామంలోనీ ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా ముజాహిద్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ తెలుగు ప్రసంగీకులు అఫ్రోజ్ అహ్మద్ గారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ధార్మిక విద్యను అభ్యసించి మంచి పౌరులుగా మెలగాలని, తల్లిదండ్రులు పిల్లలకు ప్రాపంచిక జ్ఞానంతో పాటు ధార్మిక విద్యను నేర్పించి, నైతిక విలువలు పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ముస్లిం సమాజం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నదని ఆర్థికంగా ,సాంఘికంగా ,రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు ముస్లింలకు

మిగతా 2లో

## ప్రజలకు ఎల్లప్పుడూ అండగా.. పోలీసు శాఖ

### జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఆత్మకూర్ (ఎస్) మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో తల్లి లక్ష్మిని రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో, 15 రోజుల క్రితం తండ్రి రాములు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారులకు అండగా సూర్యాపేట జిల్లా పోలీస్ నిలిచారు. సోమవారం గట్టికల్లు గ్రామంలో పిల్లల గృహాన్ని సందర్శించి పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా పిల్లలకు నిత్యావసరాలు, పాఠ్య పుస్తకాలు, నగదు ఆర్థిక సహాయంను జిల్లా ఎస్పీ నరసింహ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి పిల్లలను, కుటుంబాలను ఒంటరి వాళ్ళను చేయవద్దని అన్నారు.ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పిల్లల యొక్క పరిస్థితిని గమనించి స్నేహపూర్వక పోలీస్, పోలీస్ ప్రజా భరోసా ద్వారా పోలీస్ శాఖ తరపున సహకారం అందించాలని గట్టికల్లు గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కుటుంబ పెద్దను, తల్లిదండ్రులను కోల్పోయి పిల్లలు ఈ పరిస్థితికి రావడం బాధాకరం అన్నారు. పిల్లలతో మాట్లాడుతూ బాగా చదివి పెద్ద ఆఫీసర్ కావాలని ఆకాక్షించారు.పోలీసు శాఖ అనగానే సమాజంలో ఒక రకమైన భావన ఉండేది, ప్రస్తుతం పోలీసులు స్నేహపూర్వక పోలీసింగ్ తో ప్రజలకు చేరువయ్యారని, పోలీసు అనగానే కేసులు, కోర్టులు అనే భావన వీడాలన్నారు.ఇలాంటి సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు అండగా ఉంటు న్నామని, పోలీసులు మన కోసం ఉన్నారని, మన వారు అనే సద్భావన కలగాలని కోరారు. ఇప్పటి వరకు పిల్లలకు అండగా నిలిచిన స్థానిక ప్రజలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, స్వచ్ఛంద సంవస్థలకు అభినందనలు తెలిపినారు. పిల్లలను చేరదీసి వారి పోషణ, అలపాలన చూస్తున్న అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాచకొండ రమేష్, హేమలత దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఆత్మకూర్ (ఎస్) ఎస్ఐ శ్రీకాంత్, జిల్లా పోలీసు వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐ సురేష్, స్థానిక ప్రజలు, యువత పాల్గొన్నారు.



## గోవిందపురం ఎల్ గ్రామంలో

# ధార్మిక సభ విజయవంతం

### మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా

ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్,మండల ప్రధాన కార్యదర్శి చాంద్పాషా, ఉపాధ్యక్షులు షాజహాన్, కార్యదర్శి రఫీ, దస్తగిర్, సభ్యులు బాబు, షరీఫ్, మజీద్ కమిటీ అధ్యక్షులు జానిమియా,సభ్యులు రంజాన్, మధార్, సలీం, నాగులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీ చాటుకున్న వ్యక్తులు

### పర్సు పొగట్టుకున్న వ్యక్తికి అందజేత

**బూర్గంపహాడ్ ఆగస్టు 04 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ భద్రాచలం వెళ్లే మార్గమధ్యంలో తన పర్సును పోగొట్టుకోగా అదే దారిలో భద్రాచలం ఆటోలో వెళుతున్న ఖమ్మం జిల్లా కొణిజర్ల కు చెందిన పెరిక రోషయ్య, చల్లా లక్ష్మీనారాయణ, బాధవత్ లలిత, లకు రోడ్డుపై పర్సు పడివుండటం గమనించి అట్టి పరుసును స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేశారు. పర్సులో సుమారు 16 వేల రూపాయలు ఉన్నాయని, పర్సులో ఉన్న ఐడెంటిటీ కార్డు ద్వారా పర్సు పోగొట్టుకున్న వ్యక్తిని పిలిపించి పర్సు దొరికిన వారి సమక్షంలోనే పర్సు పోగొట్టుకున్న ప్రశాంత్ కు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై మేడ ప్రసాద్ అందజేశారు. నిజాయితీగా పర్సును అందజేసిన వారిని ఎస్ ఐ తోపాటు పలువురు అభినందించారు.

## సంఘీభావ ర్యాలీకి సిపిఐ సంపూర్ణ మద్దతు

### పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కార్యకర్తలకు దండి సురేష్ పిలుపు

**ఖమ్మం (జనంసాక్షి)**



అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా ఈనెల ఏడున జరిగే సంఘీభావ ర్యాలీకి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర సమితి బాధ్యుల సంయుక్త సమావేశం సోమవారం గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ గాజాలో వేల మంది మరణిస్తున్నారని కేవలం సంపదపై కన్నేసి మాత్రమే ఇజ్రాయిల్ దాడి చేస్తుందన్నారు. కనీస యుద్ధ నీతిని మరిచిపోయిందని సురేష్ తెలిపారు. పసి పిల్లలు, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా జనావాసా ప్రాంతాలపై బాంబు దాడులు చేస్తుందని – ఇప్పటికే 52వేల మరణించినట్లు వివిధ అంతర్జాతీయ సంస్థలు వెల్లడించాయని ఆయన తెలిపారు. ఖమ్మంలో ఏడున జరిగే సంఘీభావ ర్యాలీలో సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ రోగ నిరోధక శక్తికి ముర్రుపాలు పట్టించాలి

### తల్లిపాల వారోత్సవాలు

**బూర్గంపహాడ్ ఆగస్టు 04 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ లో సూపర్వైజర్ సక్కుబాయి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని గర్భిణీలకు, బాలింతలకు తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, మరి ఏ ఇతర ద్రవ పదార్థాలను పట్టించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, సుమిత్ర, నాగమల్లేశ్వరి, సుబ్బరత్నం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్

# ఎన్నిక ఏకగ్రీవం

**భద్రాచలం ఆగస్టు 04 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణంలో నూతనంగా ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా పోకల శ్రీనివాస్, కార్యదర్శి గా బాల కిరణ్ లను ఎన్నుకున్నారు. భద్రాచలం పట్టణ ప్రజలకు, పట్టణ పోలీసులకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల అధికారులకు, వ్యాపార వర్గాల వారికి, తెలియజేసి, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అనే ఎలెక్ట్రానిక్ మీడియా సభ్యుల చేత నూతనంగా ప్రెస్ క్లబ్ ను గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్.. అధ్యక్షులు గా పోకల శ్రీనివాసరావు (వి6 న్యూస్) ఉపాధ్యక్షుడు గా చెట్టి జస్వంత్ (99టీవీ క్రైమ్ జిల్లా బ్యూరో), కార్యదర్శి గా బి. బాల కిరణ్ (ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శి గా తమ్మల్ల రాజేష్ ( హెచ్ఎం టీవీ), కోశాధికారి గా లంకా రాజేష్ (రాజ్ న్యూస్) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజక వర్గంలో, పట్టణంలో మీరు నిర్వహించబోయే ప్రెస్ మీట్ లకు, అధికార కార్యక్రమాలకు 9866175160,8886886931. ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించి సహకరించగలరని కోరారు.



## బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకం అవ్వాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, ఆగస్టు 4 ( జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగవలసిన సమయం ఆసన్నమైనదని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఐక్యంగా ముందుకు సాగి మనకు రాజ్యాంగ పరంగా దక్కవలసినటువంటి బీసీ రిజర్వేషన్లను సాధించుకోవడం కొరకు ఐక్య ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరహాలోనే నేడు రాష్ట్రంలో బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్ల కోసం త్వరలోనే రహదారుల దిగ్బంధం, రోడ్లపై వంటా వార్పు కార్యక్రమాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నాం అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే అని ప్రతి బీసీ సోదరుడు పార్టీలకు అతీతంగా కలిసి ముందుకు సాగాలని అన్నారు అత్యధికంగా ఓట్లు ఉన్న బీసీలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ స్థానాలకే బీసీలు పరిమితం కాదు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ లు ఎమ్మెల్యేలు, ఎంపీలు గా ముఖ్యమంత్రి గా చేసే వరకు అందరం కలిసి గట్టిగా పోరాటం చేయాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టేటి రమేష్, శంకర్, గంగాధర్, రమేష్, కోటేష్, వీరస్వామి, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క రైతు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన ఉండాలి..

### ఆయిల్ పామ్ సాగుపై రైతు విజ్ఞాన యాత్రలో ఏడిఏ విజయచంద్ర..

**చింతకాని, ఆగస్టు 04(జనంసాక్షి)**



మధిర డివిజన్ పరిధిలో బోనకల్ మరియు చింతకాని మండలాల రైతులకు ఆయిల్ పామ్ సాగుపై, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించడం జరిగింది.విజ్ఞాన యాత్ర లో సత్తుపల్లి మండలం లో బేతుపల్లి గ్రామంలో గల ఆయిల్ పామ్ తోటలను సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) స్వర్ణ విజయ చంద్ర ఆధ్వర్యం లో సందర్శించడం జరిగింది.ఈ క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగులో అనుభవజ్ఞులైన రైతుల ద్వారా వారు చేపట్టే యాజమాన్య పద్ధతులు మరియు ఆయిల్ పామ్ సాగు చేయడం వలన పొందే ప్రయోజనాలు గురించి తెలియజేయడం జరిగింది. ఆయిల్ పామ్ లో సాగు చేస్తున్నటు వంటి అంతర పంటల సాగు వక్క, మిరియాలు, కోకో వంటి పంటల సాగు మరియు పొందే ఆదాయం గురించి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా దమ్మపేట మండలం లో గల అప్పారావుపేట నందు గల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో రైతులకు ఫ్యాక్టరీ సిబ్బంది ద్వారా ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి విధానం మరియు ఆయిల్ దిగుబడి గురించి రైతులకు తెలియజేయడం జరిగింది సందర్శించిన అవగాహన కలిగేలా వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్ కుమార్ (బోనకల్), సోములపల్లి మానస (చింతకాని), ఉద్యాన వన అధికారి(మధిర) విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, బోయినపల్లి రాము, మురికిపుడి తేజ, బద్దల కార్తీక్, ధారగాని కళ్యాణి, షేక్ అయేషా ఫాతిమా, ఎమ్.డి తాహియా నౌషీన్, ఆయిల్ పామ్ ఏరియా అధికారి బి. నరేష్ మరియు బోనకల్, చింతకాని మండలాల రైతులు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు అమృతం : సిడిపిఓ జయలక్ష్మీ

❍ శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచేవి తల్లిపాలే.. ❍ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలకు అవగాహన



**మణుగూరు ఆగస్టు 04 (జనంసాక్షి):** మణుగూరు మండలం గుట్టమల్లారం అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.బాలింతలకు సిడి పి వో జయలక్ష్మి తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువుకు మాంస కృత్తులు, కొవ్వు పిండి పదార్థాలు ద్రవాలు అన్ని తల్లి ముర్రిపాల నుంచి వస్తుంది. మొదటి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు అమృతహారంగా ఉపయోగపడుతాయి. అమ్మ పాలు శిశువుకు అందించేందుకు ఆధునిక సమాజంలో మహిళలు వెనకడుగు వేస్తున్నారు. అటు తల్లులు ఇటు పిల్లలు ఎన్నో అనారోగ్య కరమైన రుగ్మతలకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఆగస్టు ఒకటి నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఇలాంటి కార్య క్రమాలు వల్ల తల్లి పాలు ప్రాముఖ్యతను బిడ్డల ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. తల్లికి పాలు బాగా వచ్చేలా పాలకూర సొరకాయ బొప్పాయి క్యారెట్ వంటివి పాలు పడేందుకు దోహదపడు తాయి.దీంతో పాటు శరీరాన్ని వేసుకుని దుస్తులను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలి. బాలింతలు శ్రేష్టమైన ఆహారాన్ని పాలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్, కార్యకర్తలు, బాలింతలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జేసి కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన బాజీబాబా

**ఖమ్మం(జనంసాక్షి) :** బిఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘం సీనియర్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల (ఆర్జేసి) కృష్ణ ఐయూఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణ పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బాజీబాబాకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాజీ బాబా మట్లాడుతూ బీసీల పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐయూఎంఎల్ నాయకులు అబ్దుల్ రహీమ్, సర్వర్ పాషా, అరుణ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యకర్తల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**కనగల్, ఆగస్టు 4 (జనం సాక్షి)** ఏళ్ల తరబడి నల్లగొండ నడిబొడ్డున క్లాక్ టవర్ సెంటర్లో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను పునర్ నిర్మించిన సందర్భంగా అట్టి భవనాన్ని యధావిధిగా కొనసాగించకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికార అహంభావంతో తన సొంత కార్యాలయం కింద మార్చుకోవడం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిలయంగా మారుస్తున్నందున దీన్ని సామరస్యంగా అడుగుదామనుకున్న బిజెపి కార్యకర్తలను పోలీసులచే అప్రపజాస్మికంగా అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్లకు తరలించడానికి బిజెపి పార్టీ పక్షానతీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేరేల్లి చంద్రశేఖర్ లు తెలిపారు. అరెస్ట్ అయిన నాయకులను కనగల్ పిఎస్ కు తరలించిన విషయాన్ని తెలుసుకున్న నాయకులు స్టేషన్కు చేరుకొని సొంత పూచికత్తుపై తీసుకెళ్లారు. అరెస్ట్ అయిన వాళ్లు మాజీ కౌన్సిలర్ నూకల వెంకటనారాయణ రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులకరం బిక్షం, మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, ఉపాధ్యక్షులు పంతంగి సైదులు గౌడ్, చింతా రామకృష్ణ, బోగరి అనిల్ కుమార్, మహేష్, రవి, మహిళా మోర్చా నాయకురాలు ఉన్నారు



## ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగను జరుపుకోవాలి

**ఈ నెల 10న బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ఈ నెల 10న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా టాకీస్ సమీపంలోని ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పట్టణ సీఐ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న బోనాల పండుగ జరగనున్న ఊర ముత్యాలమ్మ ఆలయంను ఆయన సందర్శించి మున్సిపల్, పోలీసు అధికారులతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని నలుమూలల నుంచి 10 వేల మంది వరకు భక్తులు బోనాలు సమర్పించేందుకు రానున్న నేపథ్యం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాల న్నారు. భక్తుల రద్దీని నివారించేందుకు ఆలయం వెలుపల, బయట బారీ కేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశాంత వాతా వరణంలో ఉత్సవాలు జరిగేందుకు ఆలయ కమిటీలు, అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయా శాఖల అధికారులు తెలిపారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకం, ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



**చంద్రుగొండ, ఆగస్టు 4 (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించబడింది. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఎస్ కంపెనీ మంతెన కేశవరాజు, కళావతి దంపతులు, సత్యనారాయణ,రమా దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. రాజాపురం గ్రామస్థులు ఉపేందర్ రెడ్డి,సరోజినీ దంపతులు ఆలయా నికి నైవేద్యపు గంటను సమర్పించారు.ఇవే కార్యక్రమంలో రామ చంద్రాపురం గ్రామానికి చెందిన రంగారావు,శ్రీదేవి దంపతులు, పబ్బ పవన్ కుమార్, గ్రామస్తులు, భక్తులు స్వామివారి మహా ప్రసా దాన్ని స్వీకరించారు.కార్యక్రమం నిర్వహణలో ఆలయ వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణచంద్రరావు, మేనేజర్ పీవీ రమణ లు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

గుర్రంపోడు: ఆగస్టు 04 (జనంసాక్షి) అనారోగ్యంతో బాధపడుతున్న తమ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించాడు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. వివరాల్లోకి వెళితే నాగార్జున నియోజకవర్గం గుర్రంపోడ్ మండలంలోని కొప్పోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఐతరాజు రాము గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు.ఇదే విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సోమవారం కార్యకర్త రాము ఇంటికి వెళ్లి మనో ధైర్యం కల్పించి రూ. 25000ల ఆర్థిక సాయం చేసాడు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లా వేళలా అండగా ఉండడం నా బాధ్యత అని జైవీర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లాక్య తండాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఎరువుల షాపు ప్రారంభం





**టేకులపల్లి, ఆగస్టు 4(జనంసాక్షి):** మండలంలోని బోడు గ్రామపంచాయతీ పరిధిలోని లాక్య తండా లో బేతంపూడి పిఎసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల కేంద్రాన్ని బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ప్రారంభిం చారు. ఎరువుల కొరత మూలాన ప్రైవేట్ వ్యాపారులు ఇష్టానుసారంగా ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అధిక ధరలతో పాటు నాణ్యత లేని విత్తనాలు, పురుగు మందులను రైతులకు అంటగడుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం వలన రైతులకు అందుబాటులో ఉండటమే కాకుండా, అధిక ధరల నియంత్రణ, నాణ్యమైన విత్తనాలు, బ్రాండెడ్ కంపెనీ పురుగు మందులు లభిస్తాయి. రైతులు మోసపోకుండా సొసైటీల ద్వారా అందించే వాటిని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ప్రేమాచారీ, సొసైటీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, భూక్య సైదులు నాయక్, వసంత్, బాలాజీ రావు నాయక్, బాలు, రవి, శ్రీనివాస్,బాస్య, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి తీసుకువచ్చేలా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల స్థాయి అధికారులను ఆదేశించారు**



**గుర్రంపోడు ఆగస్టు 04 (జనంసాక్షి)** సోమవారం ఆమె గుర్రంపోడు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు.ముందుగా లబ్ది దారులు బేస్మెంట్ వేసుకునేలా ప్రోత్సహించాలని,బేస్ మెంట్ స్థాయి నుండి పురోగతి పెంచుతూనే లేంటల్ స్థాయికి,ఆ తదుపరి పూర్తిస్థాయిలో నిర్మించుకునేలా చూడాలన్నారు.ఇండ్లు మంజూరైన అత్యంత నిరుపేదలు ,ఇండ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక స్థోమత లేని వారిని గుర్తించి జాబితా పంపించాలని ,వారికి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగా ఋణమందించే బాధ్యత ఏపీ ఏపిఓలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎక్కడైనా ఇసుక, లేబర్ సమస్య ఉంటే తక్షణమే తహసిల్దార్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోకు సూచించారు. మండలానికి మంజూరైన ఇండ్ల పురోగతి విషయంలో ఆర్డిఓ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డిని ఆదేశించారు గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు,దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మండలంలోని కలెక్టర్ సుడిగాలి పర్యటన

- జడ్.పి.హెచ్.ఎస్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్
- భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**పెన్ పహాడ్, ఆగస్టు 04 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సోమవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు. జడ్.పి.హెచ్.ఎస్ లో పరిసరాలతో పాటు తరగతి గదులు పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న జీవ శాస్త్రంలోని జీర్ణవ్యవస్థలో శరీర భాగాల పనితీరుపై, ఇంగ్లీష్ సబ్జెక్టు పై విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని , కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించి విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.తదుపరి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, న్యూ మెథడాలజీని విద్యార్థులకు ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషలపై విద్యార్థులు పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించి 10వ తరగతి విద్యార్థినులతో ముచ్చటించారు. టీచర్లు పాటలు ఎలా చెబుతున్నారు? భోజనము రుచికరంగా ఉంటుందా? ఇంకా ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆటలు ఆడుతున్న విద్యార్థినుల క్రీడా ప్రతిభను పరిశీలించి ఆటలపై మరింత శ్రద్ధ పెట్టాలని



సూచించారు. వంటగదిలోని కూరగాయలు, నూనె, పప్పు దినుసులు వంట సామాగ్రిని పరిశీలించారు. తాజా కూరగాయలతో పాటు నాణ్యమైన సరుకులను మాత్రమే వంటకు ఉపయోగించాలని విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చేతులు, వంట సామాను కడుగు ప్రదేశంలో ఈగలు లేకుండా శుభ్రత పాటించాలని సూచించారు. ఇంకా కావాల్సిన మౌలిక వసతులపై నివేదిక ఇవ్వాలని ఎస్ ఓ సూచించారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేదని ఎస్ ఓ ఆసియా జబీనా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలో పరిశీలించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతామని అనంతరం పూర్తిస్థాయి ప్రహరీ నిర్మాణం చేయబడతామని హామీ ఇచ్చారు. తదుపరి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ లాలూ నాయక్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అధికారులు గ్రామాల వారిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా 2953 అర్జీలు వచ్చాయని వాటిలో 925 అర్జీలకి నోటీసులు జారీ చేయడం జరిగిందని, 10 అర్జీలను పరిష్కరించడం జరిగిందని మిగిలినవి వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఎంపీడీవో ఏ.జానయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, కేజీబీవీ ఎస్ ఓ ఆసియా జబీన్, పి ఈ టి జానకమ్మ, రెవెన్యూ సిబ్బంది, ఏపీవో రవి, టీఏ ఏక స్వామి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు కాళేశ్వరంపై మాజీ మంత్రి హరీష్ రావు

# పవర్ పాయింట్ ప్రజంటేషన్

**మాజీ రాజ్యసభ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్ రావు నిర్వహించే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను ప్రత్యేక స్క్రీన్ ల ద్వారా ప్రజలు వీక్షించేందుకు నేటి మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు మాజీ రాజ్యసభ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, బొల్లం మల్లయ్య యాదవ్, నాయకులు ఒంటెద్దు నర్సింహ్మారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# హిరే కార్ శ్రీను జన్మదిన వేడుకలు

**సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్**



**భువనగిరి, ఆగష్టు 4 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి ఎంపీ చాముల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరుడు హిరే కార్ శ్రీను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాహంగిర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు తాగునీటిని అందించాలన్నదే సంకల్పం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్న అధికారులే మిషన్ భగీరథలో కొనసాగాలి
- టైం పాస్ చేసేందుకు వచ్చిన అధికారులు ఇక్కడ ఉండవద్దు ఎమ్మెల్యే సూచన



**చౌటుప్పల్, ఆగస్ట్ 4(జనం సాక్షి ):** ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్న అధికారులే మిషన్ భగీరథలో కొనసాగాలని, టైం పాస్ చేసేందుకు వచ్చిన అధికారులు ఇక్కడ ఉండవద్దని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సూచించారు.మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గానికి సరిపడా శుద్ధి చేసిన త్రాగునీరు అందించాలంటే, లింగోటం నుండి 70 ఎంఎల్డీ నీటిని తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం లింగోటం వద్ద 70 ఎంఎల్డీ నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, దేవరకొండ నియోజకవర్గానికి కూడా అక్కడి నుంచే తాగునీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 ఎంఎల్డీ నీటిని అందించే విధంగా నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తేనే రెండు నియోజకవర్గాలకు తాగునీటి అవసరాలు తీరతాయని సూచించారు. ముఖ్యంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ లెక్కలకంటే ఎక్కువ జనాభా నివసిస్తోందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం అందిస్తున్న నీరు చాలడం లేదని వివరించారు. చౌటుప్పల్, నారాయణపూర్ మండలాలకు ప్రతి రోజూ సరిపడా నీటిని అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డీ నీరు తీసుకోవడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా అందించే నీరు శుద్ధి చేయబడినదై ఉండాలని, బోర్ వాటర్, మిషన్ భగీరథ వాటర్‌ను వేర్వేరు పైపులైన్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ ప్రత్యేక వాటర్ ట్యాంకులు ఉన్నాయా లేవా అనే అంశాన్ని పరిశీలించాలని, ప్రతి ఇంటికి నీరు చేరే విధంగా ప్రపోజల్స్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుద్ధి చేయని నీరు తాగడం వల్ల ప్రజలు 90 శాతం రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే అధికారులే ఇక్కడ పనిచేయాలని, మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో ఇకపై ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ఈ సమీక్షలో ఈఈలు భువనగిరి కరుణాకరన్, లక్ష్మీనారాయణ, శాంతి కుమారి, డిఈలు దీన్ దయాల్, సంపత్, ఏఈలు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

### బూత్‌స్థాయి నుంచి బిజేపీ పార్టీని బలోపేతం చేయాలి

### సమ్మిడి ప్రకాష్ రెడ్డి

**చింతపల్లి, ఆగస్టు 04 (జనం సాక్షి)**
కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి అన్నారు.. చింతపల్లి మండల కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా మండల కేంద్రంలోని 40 బూతు అధ్యక్షుడు గజ్జె అభినవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఇంటింటికి భారతీయ జనతా పార్టీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి పాల్గొన్ని ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో చేసినటువంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలబట్టే ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు.కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూతులో పార్టీని సంస్థగతంగా బలోపేతం చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపీటీసీలు జడ్పిటిసి సర్పంచులను మరియు వార్డు మెంబర్లను గెలిపించాలని ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు ,మండల ప్రబారి తూటుపల్లి రవి కుమార్ ,సీనియర్ నాయకులు దావ శ్రీనివాస్ ,కుకుడపు రామకృష్ణ , మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, శివర్ల రమేష్, నాళ్ళ శివకుమార్, ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్, గొడ్డేటి మధు, వనం శేషు ,కుందేళ్ళ చెన్నయ్య ,క్రాంతి రెడ్డి , కట్ట నరసింహ ,జ్ఞానేశ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ మాలపల్లి లో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ, పోతురాజు దేవతల నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవము మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల 7 నిమిషాలకు వేద పండితులచే దాతల సహకారంతో విగ్రహల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాలపల్లి ఎస్సీ కాలనీ గ్రామ పెద్దలు,దొండపాడు గ్రామ పెద్దలు,ప్రజలు, అయ్యగార్లు,మహిళా సోదరీమణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డయాగ్నస్టిక్ సెంటర్లలో దోపిడి

**అవసరమైన వాటికి లేని వాటికి బ్లడ్ టెస్టులు**
**ఒక సెంటర్ కు మరొక సెంటర్ కు పొంతన లేని రిజల్ట్స్**




**చంద్రుగొండ,ఆగస్టు 4 (జనంసాక్షి ):**
చంద్రుగొండలో అవసరమైన అవసరం లేకున్నా డయాగ్నస్టిక్ సెంటర్లలో రక్త పరీక్షలు, ఒక డయాగ్నస్టిక్ సెంటర్ కు మరొక డయాగ్నస్టిక్ సెంటర్ కు మధ్య రక్త పరీక్షలలో తేడాలు. ఏది నమ్మాలో తెలియక తికమక పడుతున్న ప్రజలు. అనుమానంతో పట్టణాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకుంటే బట్టబయలవుతున్న డయాగ్నస్టిక్స్ సెంటర్లలోని ఫలితాలు. ప్రస్తుతం ఇటీవల కురిసిన వర్షాలతో పలువురు జ్వరాల బారిన పడటంతో కొందరు ఆర్ఎంపీలు రక్త పరీక్షల నిమిత్తం డయాగ్నస్టిక్స్ సెంటర్లకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ పరీక్షలకు పంపుతుండడంతో అనవసరంగా వందలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని తీరా పరీక్షలు చూశాక చాలామందికి సంబంధిత జ్వరాలకు సింప్టమ్స్ ఉన్నాయని రకరకాల మందులతో ప్రజలను పిప్పి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఒక వ్యక్తి షుగర్ వ్యాధి సంబంధిత పరీక్షలు నిర్వహించగా ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ 95 రాగా అనుమానంతో పట్టణంలో మరొక మారు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ చూసుకోవడంతో 160 రావడంతో అసలు ఏది నిజమో అబద్ధమో తెలియక మందులు వాడాలో వాడొద్దో తెలియక మానసికంగా ఇబ్బందులు పడుతున్నామని ఇటువంటి డయాగ్నస్టిక్ సెంటర్ లపై జిల్లా వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి వారు పరీక్షిస్తున్న మిషన్లు సరైనవా కావా, అసలు అవి పని చేస్తున్నాయా లేదా చూడాల్సిన అవసరం ఉంది అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ డెంగ్యూ పరీక్షలు ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లలో చూసుకోవడం వల్ల ప్రజలు అనవసర ఇబ్బందులకు గురవుతూ వారికి డెంగ్యూ ఉన్నా లేకపోయినా సింప్టమ్స్ ఉన్నాయని మానసికంగా కృంగిపోయేలా చేస్తూ ఇక్కడే తాము నయం చేస్తామని పట్టణానికి వెళ్తే వేల రూపాయలు అవుతాయని కచ్చితంగా ఇక్కడ నయమవుతుందని తెలిపి అసలు డెంగ్యూ లేని వారికి మందులరూపాన వందలాది రూపాయలు, సిలైన్ బాటిల్ ఎక్కిస్తూ మించిన వైద్యం చేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని వివిధ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయంలో మండల వైద్యాధికారులతో పాటు జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్ లకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపి ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్న విషయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

## నిజాయితీ చాటిన దేవరకొండ ఆర్టీసీ డ్రైవర్ & కండక్టర్

దేవరకొండ ఆర్టీసీ డ్రైవర్ ఫయాజుద్దీప కండక్టర్ అలివేలు మంగ బస్సులో దొరికిన, 50 వేల విలువ గల లాప్టాప్ డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకున్నారు.ఆర్టీసీ డిపోకు చెందిన హైదరాబాద్–దేవరకొండ రూట్లో నడుస్తున్న బస్సులో గుడిపల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన ఘనపురం అనిల్ ఇంజాపూర్ నుంచి కొండమల్లేపల్లికి ప్రయాణిస్తూ రూ.50 వేల విలువైన తన ల్యాప్టాప్ ను పోగొట్టుకున్నాడు. డ్రైవర్ ఫయాజుద్దీన్, కండక్టర్ అలివేలుమంగ గమనించి జాగ్రత్తగా భద్రపరిచి డిపో అధికారులకు అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విచారణ చేసి బాధితునికి ల్యాప్టాప్ అందజేసినట్లు సోమవారం తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించిన సిబ్బందిని డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అభినందించారు.



జనంసాక్షి @ దేవరకొండ

# ప్రత్యామ్నాయం చూపకుండా ఇండ్ల స్థలాలు లాక్కోవద్దు

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్
- రఘునాధపాలెం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా



**ఖమ్మం, (జనం సాక్షి) :**
మండల పరిధిలోని సర్వేనెంబర్ 218 పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో ప్రత్యామ్నాయని చూపకుండా స్థలాలను లాక్కోవద్దని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు అన్నారు. సోమవారం రఘునాథపాలెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో 2007లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన భూ పోరాటాల ఫలితంగా 2009లో ఖమ్మం నగరంలోని వేలాదిమది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారని అన్నారు. తర్వాత కాలంలో పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలాలు చూపించలేదని మరల అనేక పోరాటాలు నిర్వహించిన తర్వాత 2018లో లబ్ధిదారులను కుదించి 625 మందికి తిరిగి తెలంగాణ పట్టాలను మంజూరు చేసి స్థలాలను చూపించారని తెలిపారు. గత ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల మంజూరు చేస్తామని చెప్పాటం వల్ల పేదలు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వారన్నారు. ఇప్పుడు ఈ స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో పేదల స్థలాన్ని తీసుకుని ప్రక్రియను చేపట్టిందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో పేదలకు ప్రత్యామ్నాయ%శీ% చూపకుండా ఇళ్ల స్థలాలను లాక్కోవద్దని వారన్నారు. ఈ సమస్య పైన జిల్లా మంత్రులు ఉన్నంత అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ శ్వేత కు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు ప్రత్యేకమైన చూపేందుకు ప్రయత్నిస్తున్నామని,, సమస్యను ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తాసిల్దార్ శ్వేత తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకోటయ్య, రవి కుమారి, రాము, ఉపేందర్, నాగేశ్వరరావు, నిర్మల, కాశమ్మ, హైమావతి, భద్రమ్మ, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ శాశ్వత సభ్యుల శిలాఫలకం ప్రారంభం

**చౌటుప్పల్, ఆగస్ట్ 4(జనంసాక్షి ):**
పట్టణం కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ మారుద్వతి మద్దెలమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన శాశ్వత సభ్యుల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని సోమవారం పిల్లలమర్రి మధుసూదన్, అనిత దంపతులు ప్రారంభించారు. స్టోర్ రూమ్ దాత కర్నాటి రామలింగం, రాధికా, బీరువా దాతలు డా. చోళ్ళేటి రాజయ్య, మాణిక్యమ్మలను దేవాలయ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గుర్రం నర్సింహా, కార్యదర్శి గోషిక అంజయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న ఇందిరమ్మ కమిటీలు

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి

**మధిర, ఆగస్టు 04 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు రాజకీయ జోక్యంతో అర్హులకు అందక ప్రభుత్వంపై ప్రజలకు వ్యతిరేకత పెరిగేలాగా చేస్తున్నారని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు వలన అనర్హులను అందలమెక్కిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను కట్టబెడుతూ పేద ప్రజలకు అందవలసిన ఫలాలను అందకుండా అన్యాయం చేస్తూ ప్రభుత్వానికి మచ్చ తెస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావు విమర్శించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందని అర్హుల జాబితాను సిద్ధపరిచి జమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమార్ కు ప్రజావాణిలో తహసిల్దార్ ఉషాశారదకు అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని లబ్ధిదారుల దరఖాస్తులను అందించారు. జమలాపురం గ్రామపంచాయతీ వద్ద అర్హులైన లబ్ధిదారులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తన అనుయాయులకు తనకు నచ్చిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను



మంజూరు చేయించారని అర్హులైన పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. జమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,ఇళ్ల స్థలాల కొరకు,రేషన్ కార్డులకు దరఖాస్తులు, వృద్ధాప్య పెన్షన్ దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకొనగా వాటి పరిష్కారం కొరకు ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందించడం జరిగిందని అన్నారు. దరఖాస్తుదారులు వీటి పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారుల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ ఇష్టానుసారం లబ్ధిదారులను ఎంపిక చేశారని విమర్శించారు. ఈ విషయంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని అసలు పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామాలలో రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలలో ఎటువంటి అన్యాయం జరగకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,పెసరమల్లి ఇమెలమ్మ,నాగులవంచ వెంకట్రామయ్య, కూడలి నాగేశ్వరరావు, తాళ్లూరు వెంకటనారాయణ, స్థానిక గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధినేనిగూడెంలో నూతన ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన

**మధిర, ఆగస్టు 4 జనంసాక్షి:**
మండల పరిధిలోని సిద్ధినేనిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వేల్పుల జ్యోతి కి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్‌గా నిలిచిన త్రివేణి



**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలో ని ఎంబి గార్డెన్స్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన తేజ వెపన్ కరాటే లో మొదటి స్థానం మరియు మోక్షిత, విహాస్, కీర్తన లు మొదటి స్థానంలోనూ మహీధర్ విష్ణు లోకేష్ బెన్సన్ రాజు లు ద్వితీయ స్థానంలోనూ, యశస్విని, హర్షిత, చైత్రిక, జతిన్, శ్రీజయంత్, సత్య వర్ధన్ తృతీయ స్థానంలోనూ నిలిచారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్యులర్ మరియు కోకర్యులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు కరాటే మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





### టిడిపి పై అవాకులు చవాకులు

# పేలటం మానుకోవాలి

**మధిర, ఆగస్టు 04 జనంసాక్షి:**
బనకచర్లప్రాజెక్టు పేరుతో టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, యువనేత మంత్రి నారా. లోకేష్ పై బి.ఆర్.యస్ నాయకులు కే.టి.ఆర్, హరీష్ రావు విషం చిమ్ముతున్నారని టిడిపిరాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు, పట్టణ అధ్యక్షుడు మల్లాది.హనుమంతరావు, ఐ.టి.డి.పి నాయకుడు వేమూరి.సునీల్, జిల్లా నాయకుడు వంగాల.రామకోటి, మండల అధ్యక్షుడు మార్నీడి.పుల్లారావు విమర్శించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెంటిమెంటు రాజకీయాలు చేసినా తెలంగాణ ప్రజలు పట్టించుకోరని మండిపడ్డారు.బి.ఆర్.యస్ ట్రాప్ లో పడి తెలంగాణ రాష్ట్ర మంత్రులు కూడా తాజాగా కొన్ని వ్యాఖ్యలు చేశారని నాయకులు పేర్కొంటూ భవిష్యత్తులో ఇలా ఏ పార్టీకి చెందిన వారు టి.డి.పి నాయకత్వం మీద అనవసర విమర్శలు చేసినా సరైన రీతిలో స్పందించటం జరుగుతుందని తెలిపారు.తెలంగాణలో టి.డి.పి, బి.జె.పి,జనసేన కూటమి ఏర్పడకూడదనేది బి.ఆర్.యస్ ఎజండా అన్నారు,విద్వేషాలు రెచ్చగొట్టే పయత్నం చేసే అన్ని శక్తులకు గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో యలమంచలి.శివ,అనుమ్మెలు.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ని బలియమైన శక్తిగా నిలబెడదాం

## సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా

**ఖమ్మం రూరల్, ఆగష్టు 04 (జనం సాక్షి)**
ఖమ్మం రూరల్ , ఎదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ పార్టీని బలీయమైన శక్తిగా నిలబెట్టేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల సిపిఐ నేత చిదుముల బాబు రెడ్డి నివాసంలో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన పార్టీ సభ్యులు, సానుభూతిపరులకు కౌన్సిల్ రెండు నిమిషాలు సంతాపం వ్యక్తం చేసింది. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.... రాబోవు స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై సంస్థాగత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా బాధ్యత తీసుకొని ప్రజల నమ్మకాన్ని చురగొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , అజ్మీర రామ్మూర్తి ,సిద్ధినేని కర్ణ కుమార్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య , ఉన్నం రంగారావు, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శులు కలింగి మోహన్ రావు , బానోతు రామ్మూర్తి, గ్రామ శాఖ- డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐకేపి నూతన ఏపిఎం గా వల్లూరు కల్పన

**పెనుబల్లి, ఆగష్టు 4(జనంసాక్షి)**



ఇందిరా క్రాంతి పథకం(ఐ కే పి ) పెనుబల్లి మండల నూతన ఏ పి ఎం గా వల్లూరు కల్పన సోమవారం జాయిన్ అయ్యారు, గతంలో ఇక్కడ పనిచేసిన ఏ పి ఎం బదిలీ పై సత్తుపల్లి వెళ్లడంతో ఆమె స్థానంలో ముదిగొండ మండలం నుండి కల్పన ఏపిఎంగా ఇక్కడకు వచ్చారు. ఏపిఎం కల్పన ఇందిర క్రాంతి పదకం ప్రారంభంలో ఇదే మండలంలో సిసి గా పనిచేశారు,పరిచయాలు, అనుభవము ఉన్న పెనుబల్లి మండలానికి పదోన్నతులు పై ఏ పి ఎం గా రావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు.




## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి..

**కోదాడ, ఆగస్టు 4 (జనం సాక్షి):**
చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటనారాయణ అన్నారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని రిశ్విని ఖమ్మంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలు అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించి చదువుతోపాటు క్రీడల్లోను రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్, ఉపాధ్యాయులు కన్నయ్య, రాయుడు, నాంచారయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత కంప్యూటర్,టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**ఉచిత కంప్యూటర్,టైలరింగ్ శిక్షణను యువత సద్వినియోగ పరచుకోవాలి**



**దేవరకొండ, ఆగష్టు 04(జనం సాక్షి)**
ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందిందని, స్కిల్ డెవలప్మెంట్ సామర్థ్యం ఉన్నవారే ఉపాధి పొందుతున్నారని, ఉచిత కంప్యూటర్ శిక్షణను ఉపయోగించుకొని యువత నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఉత్తమ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత లావుడి బాషా అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఎస్ ఎస్ వి వై వారి ఆర్థిక సహకారంతో కంప్యూటర్,టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను వారు ప్రారంభించారు.నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పట్టణ, పరిసర ప్రాంత యువతకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని నడుపుతున్నమని బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు గ్రహీత లావుడి భాష పేర్కొన్నారు. కంప్యూటర్, కుట్టు మిషన్, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ లు రవి నాయక్, శాంతి, టైలరింగ్ పొందు మహిళలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన తయారీ ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి

**ఎంఇఓ రవి నాయక్**

**మిర్యాలగూడ ఆగస్టు 4 (జనంసాక్షి)**
మధ్యాహ్న భోజన తయారీ ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోని విద్యార్దులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని త్రిపురారం ఎంఇఓ రవి నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని చెన్నైపాలెం ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించి రుచి చూసి వంటకాలు రుచికరంగా చేశారని చెప్పారు.ప్రస్తుత వానాకాలం సీజన్ లో తగు జాగ్రత్తలు తీసుకోనీ వంటలు చేయాలని కోరారు. మెనూ పాటిస్తూనే, శుభ్రత పట్ల జాగ్రతగా వుండాలని తెలిపారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాద్యాయులు సత్య నారాయణ, సైదయ్య,నరసింహ స్వామి,లక్ష్మి, మాలోత్ దశరథ్ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మీ, నరేందర్, ఝాన్సి, లలిత, బాలు నాయక్, తిరుపతమ్మ,సరస్వతి,రాము,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ లో స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ విడుదల కు నోచుకోని ప్రజాపాలన ప్రభుత్వం

**ఎస్ ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్**



**భువనగిరి, ఆగష్టు 4(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలయాపనతో ప్రజాపాలన ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్ అన్నారు. పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్లో పట్టణ సహాయ కార్యదర్శి కరెట్లపల్లి భవాని శంకర్ అధ్యక్షతన భువనగిరి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎలా కాలయాపన చేసిందో ఈ ప్రజా పాలన ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తుందనిన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఎనిమిది వేల కోట్ల 3 వందల స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉండి అనేక వాగ్దానాలు చేసే అధికారంలోకి వచ్చినంక విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా కేవలం మాటలకు పరిమితం అవుతూ ముందుకెళుతుందని అన్నారు. తెలంగాణలో విద్యార్థులు స్కాలర్షిప్లు రాక తీవ్ర ఇక్కట్లు గురి అవుతూ చదువుకు పేద విద్యార్థులు దూరమవుతున్నారని అన్నారు. నెలలో అనేకసార్లు క్యాబినెట్ మీటింగ్లు పెట్టి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోవడం అంటే దేనికి సంకేతం అని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణలో విద్యారంగం అనేక సమస్యలతో ఉన్నదని పరిష్కరించే నాధుడే లేరని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం అంటే కేవలం మాటలు చెప్పే ప్రభుత్వం లాగానే మిగిలిపోయిందని వారు అన్నారు. పేద విద్యార్థుల బాధలను పట్టించుకోని తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులందరినీ సమీకరించి పోరాటాలను ఉదృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు ఏడుమేకల మహేష్, సుష్మ, దీప్తి పట్టణ నాయకులు వెన్నెల,ప్రేమజ, మౌనిక, పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగవెల్లి మధు**

**వేములపల్లి ఆగష్టు 04(జనంసాక్షి):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణకు స్వర్ణ యుగమని, సోనియమ్మ ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతఃకరణ శుద్ధితో మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి కృషితో అమలవుతున్న 6 గ్యారంటీలను ప్రజలకు వివరించడం తో ప్రభుత్వ పథకాలుపొందినప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి అఖండ విజయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షుడు పుట్టల కృపయ్య, నాయకులు రావు ఎల్లారెడ్డి పుట్టల వెంకన్న, మాతంగి చంటి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన స్మశాన వాటికలను పరిరక్షించాలి

**కబ్జా చేస్తున్నవారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన పెంట నరసింహ**

**భువనగిరి, ఆగష్టు 4(జనంసాక్షి)**
ముదిరాజ్ కులస్థులకు (ముదిరాజ్ సంఘం ) చెందిన స్మశాన వాటికను "1064" సర్వేనెంబర్ కలిగిన భూమిని అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన స్మశాన వాటికల పరిరక్షణ కమిటీ యాదాద్రి భువనగిరిజిల్లా కమిటీ అధ్యక్షులు పెంట నర్సింహ్మ ముదిరాజ్ మాట్లాడుతు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి ఎదురుగా ఉన్న మా ముదిరాజ్ కులస్థుల సమాధులను కొంతమంది గుర్తు తెలియని దుండగులు భూమిని చదును చేస్తున్నారు.ఇట్టి భూమిలో సుమారు 60 కి పైగా సమాధులు తీసివేశారు అని వీరిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు ,మాజీ కౌన్సిలర్ ఎనబోయిన జహంగీర్, సాధు విజయ్, గొౠెంకల శివశంకర్, ఇట్టబోయిన గోపాల్, ఉడత భాస్కర్, దుగ్యల రవి,షాగంటి నర్సింహా, గడిల ప్రభాకర్,గుర్రాల మల్లేష్, పెంట నితీష్, తుమ్మల నగేష్,పెంటబోయిన నాగరాజు,బాలరాజు,కొల్పుల హరినాథ్, ఇండ్ల శ్రీను, ప్రవీణ్ ,ముదిరాజు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## బీసీరిజర్వేషన్ సాధనకు కలిసి రండి



**కోదాడ, ఆగస్టు 4( జనం సాక్షి):**
బీసీల రిజర్వేషన్ సాధనకు సకల జనులు సహకారం అందించాలని సాధన సమితి నాయకులు ధూళిపాల ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం కోదాడలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది . అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎలాగైతే సకల జనులు ఐక్యమై ప్రపంచం ఆశ్చర్యపోయేలా సమ్మె చేసి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీలు న్యాయమైన, రాజకీయ వాటా కోసం చేస్తున్న ఈ పోరాట%శీ% లో కూడా సకలజనులు మద్దతి ఇచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాలని, ముఖ్యంగా ఎస్టీలు, ఎస్టీలు ఉద్యమానికి వెన్నుముకగా నిలిచి ముందుకు నడిపించాలని బీసీలు చేసిన ఉద్యమానికి మందకృష్ణ మాదిగ తన సంపూర్ణ మద్దతు ఇప్పటికే ప్రకటించి ఉన్నారని అలాగే గిరిజనలు కూడా ఉద్యమానికి ఊతమివ్వాలని, బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఒక రాజకీయ పార్టీ జాతీయ స్థాయిలో అడ్డంకిగామారిన విషయాన్ని సకల జనులు గమనించాలని ఆ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు సంసిద్ధం కావాలని ఆయన ఉద్బోధించారు. చిత్తశుద్ధితో ప్రజలు ఏ ఉద్యమం చేసినా ఇంతవరకు అపజయం పొందలేదని ఇది చరిత్ర చెబుతున్న సత్యమని, బీసీ ఉద్యమాల్ని అడ్డం పెట్టుకొని ఎన్నో పదవులు అనుభవించిన వారు ఇప్పుడు అధికార పార్టీలో చేరి బీసీల పట్ల చిత్తశుద్ధితో పోరాటం చేయలేక కేవలం పత్రిక ప్రకటనలకు పరిమితమైన వారికి బీసీలు తగు గుణపాఠం చెప్పే రోజు వస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కనకయ్య , మేకల శ్రీనివాసరావు , చిలక రాజు శ్రీను, పాల్గొన్నారు.

# రోటరి క్లబ్ అఫ్ ఇన్ భద్ర సారపాక 24వ ప్రమాణ స్వీకారం

**బూర్గంపహాడ్ ఆగష్టు 03 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక రోటరి క్లబ్ అఫ్ ఇన్ భద్ర 24వ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం రాత్రి 7 గంటలకు కళాభారతి ఆడిటోరియం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐటీసీ పి ఎస్ పి డి, భద్రాచలం యూనిట్ హెడ్ రోటేరియన్ శైలేందర్ కుమార్ సింఘ్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి, రోటరీ సేవల పట్ల తమ ప్రశంసలు వ్యక్తం చేశారు. గౌరవ అతిధి, ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా రోటరీ జిల్లా గవర్నర్ రోటేరియన్ రామ్ ప్రసాద్ నూతన అధ్యక్షులు రోటేరియన్ కునిశెట్టి రాం బాబు, కార్యదర్శి రో. చాంద్ బాషా, కోశాధికారి, బోర్డు అఫ్ డైరెక్టర్స్ లచే ప్రమాణ స్వీకారం చేయించి అధికార బాధ్యతలు అప్పగించారు. సభ్యుల నియామక అధికారి (ఇండక్షన్ ఆఫీసర్) గా అసిస్టెంట్ గవర్నర్ రో. శ్రీ మహాలక్ష్మి నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి క్లబ్లోకి




ఆహ్వానించారు. రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రెసిడెంట్ రో. విద్యావాణి, కార్యదర్శి మల్లికార్జున్, క్లబ్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేసి క్లబ్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం భద్రాచలం మహిళా సమితి వారి చేతుల మీదుగా బూర్గంపహాడ్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ కనపరిచిన 12 మంది విద్యార్థులకి పదివేల రూపాయల చొప్పున స్కాలర్షిప్స్ అందజేశారు. అలాగే రోటరీ జిల్లా గవర్నర్ పర్యటనలో భాగంగా మొక్కలు నాటడం, వికలాంగులకు వీల్ చైర్స్ డొనేషన్ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రో. సభ్యులు ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ డి వి ఏం నాయుడు, శ్యామ్ కిరణ్, భాస్కర్, జయంత్ కుమార్ దాస్, జగదీష్ తమక్, మనోజ్ చంద్రన్, డి పి రాయ్, పిడిజి శంకర్ రెడ్డి, దుర్గాప్రసాద్ పాకాల, యూ వి రావు, సత్యనారాయణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైనఒంటరి వితంతు మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలి

### సిపిఐ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జీ పబ్బం వీరస్వామి

మాడ్గులపల్లి ఆగస్టు 4 (జనంసాక్షి):
అర్హులైన వంటరి వితంతు మహిళలకు పెన్షన్ లతో పాటు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల కేటా యింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఐ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జీ పబ్బం వీరస్వామి అన్నారు.వేములపల్లి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి జిల్లా యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం మాడ్గులపల్లి మండల తాహాశీల్దార్ కు దరఖాస్తులనుఅందజేశారు, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జీ పబ్బం వీరస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించడంలో వితంతు ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆపద్బంధు పథకాన్ని వితంతు మహిళల కు వర్తింప చేయాలని ఆయన కోరారు. అనంతరం తహాశీల్దార్ సరోజ పావని కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాడ్గులపల్లి మండల కార్యదర్శి అబ్రహం,మహిళ నాయకులు దుర్గమ్మ స్వప్న, మంజుల, మారతమ్మ, నాగమ్మ, రేష్మ, నాగమణి,అబ్బాస్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఐక్యమైత్యంతో హక్కులను సాధించుకోవాలి

### మహిళ సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ

**మాడ్గులపల్లి ఆగస్టు 04 ( జనంసాక్షి):**
మహిళలు ఐక్యమత్యంతో ఉండి ధైర్యంగా తమ హక్కుల సాధనకోసంముందుకుసాగాలని మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ గిరి రమ అన్నారు, సోమవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో నకిరెకంటి స్వప్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా సమైక్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళ లపైనిత్యం జరిగే అరాచకాలను అరికట్టా లంటే మహిళలందదరు ఐక్యమత్యంతోఉండాలన్నారు, అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా తిరిగినప్పుడే స్వతంత్రం వచ్చినట్లు అని ఆనాటి మహనీయులు అన్నారని, నేటి సమాజం లో పట్టపగలే మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ చట్టాలు ధనికులకే చుట్టాలుగా మారిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు స్త్రీలకు అందనిద్రాక్షగామారా యన్నారు. మహిళలకు రక్షణ కల్పించి సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమవ్వడానికి



కారణం మహిళలలో చైతన్యం లేక పోవడమేనన్నారు.

**కుక్కడం మహిళా సమైక్య గ్రామకమిటీ ఎన్నిక**
మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో సోమ వారం ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య సమావేశం లో జిల్లా కార్యదర్శి గిరీ రమ పాల్గొని కుక్కడం గ్రామ కమిటీన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ మహిళా సమైక్య కార్యదర్శిగా నకిరేకంటి స్వప్న, అధ్యక్షురాలుగా గంట కావేరి, సహాయ కార్యదర్శిగా నాగమణి, నాగమ్మ, రేష్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మిర్యాలగూడ టౌన్, వేములపల్లి, మాడ్గులపల్లి,కార్యదర్శులు సమిఖాద్రి, జిల్లా యాదగిరి, తోపాటు అబ్రహం, గంట లక్ష్మీ, గంట మంగమ్మ,ఆరూరి, లక్ష్మమ్మ, మున్నిభీ, షహీదా, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానీయుడు

### ఐఏఎల్ ఆధ్వర్యంలో ఘనంగా పద్మనాభ రెడ్డి 12 వర్ధంతి

**కోదాడ టౌన్ ఆగష్టు 04 ( జనంసాక్షి )**
ప్రగతిశీల భావాలతో పౌరహక్కుల రక్షణకు హైకోర్టు సీనియర్ న్యాయవాది ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ పద్మనాభ రెడ్డి అవిశ్రాంత పోరాటం చేశారని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం ఆయన 12వ వర్ధంతి సందర్భంగా కోదాడ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం హైకోర్టులో నిరంతరం న్యాయ పోరాటం సాగించి బాధితులకు అండగా నిలిచిన మహనీయుడు పద్మనాభ రెడ్డి అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గట్ల నరసింహారావు,కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం, కార్యదర్శి వెంకటాచలం,సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి,శరత్ బాబు,యశ్వంత్,సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నరసయ్య, హేమలత, మురళి, శ్రీధర్, వెంకన్న,పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షున్ని పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య

మర్రిగూడ, ఆగస్టు 4 (జనం సాక్షి)
టీడీపీ మండల అధ్యక్షున్ని పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య,టిడిపి



మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ తండ్రి జంగయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య సోమవారం దామెర భీమనపల్లి గ్రామానికి వెళ్లి వెంకన్నను పరామర్శించి,జంగయ్య చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఏడు మండలాల టీడీపీ అధ్యక్షులు,ఏడు మండలాల టీడీపీ కార్యదర్శులు,చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,పగడాల లింగయ్య,శ్రీపతి రాంరెడ్డి, కాలనీ వేణుగోపాల్ రెడ్డి,ఎండి షరీఫ్, గడ్డంకృష్ణయ్య ,పుప్పాల యాదయ్య, కాసర్ల అంజయ్య, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, గుణగంటి శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, దోమల ముత్తయ్య, బేత నరసింహ,నాయకులు, తదితరులు ఉన్నారు.

## 'రాజీవ్ యువ వికాసం 'పథకాన్ని అమలు చేయాలి

### ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి : డీవైఎఫ్ఐ

**మిర్యాలగూడ, ఆగస్టు 4 (జనంసాక్షి)**
రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) జిల్లా



అధ్యక్ష కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలిస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని విమర్శించారు. బడ్జెట్లో రూ.6 వేల కోట్లు కూడా కేటాయించి ఇవ్వడం మరిచి పోయింద ్నారు. ఇప్పటికే ఆ పథకంలో భాగంగా 16, 25,000కు పైగా నిరు ద్యోగులు దరఖాస్తు చేసుకుని రుణాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు. సిబిల్ స్కోరుతో సంబంధం లేకుండా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఆయా శాఖల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ, జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలి

### దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ

**వేములపల్లి ఆగస్టు 04(జనంసాక్షి):**
బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రామ్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచు తాయని దామరచర్ల ఐసీడీఎస్ సిడిపిఓ చంద్రకళ అన్నారు. మండల కేంద్రంలోని వేములపల్లి -2 అంగన్వాడి కేంద్రంలో సోమవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసా గించాలన్నారు. అనంతరం బాలింతల ఇంటికి వెళ్లి తల్లి పిల్లల యోగ క్షేమలను అడిగి తెలుసుకుని పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పరిమి రజని, అంగన్వాడీ టీచర్లు జయమ్మ, శశికళ, ప్రైమరీ స్కూల్ సీఆర్పీ వాసంతి, ఏఎన్ఎం శైలజ ,కవిత ఆశ వర్కర్లు ,గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలన లోనే గ్రామాల అభివృద్ధి

## బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు సాదినేని శ్రీనివాసరావు



**వేములపల్లి ఆగస్టు 04 ( జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ పాలన లోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావుఅన్నారు.సోమవారం వేమలపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దమాం భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ గ్రామాన బిజెపి కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం సాధినేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపితో మాత్రమే సాధ్యమని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడమే బిజెపి ప్రభుత్వానికి గ్రామాలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పూర్వ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ మాట్లాడుతూ గ్రామాలకు11 రూపాయలను కేంద్రం కేటాయిస్తే అది కింది స్థాయికి చేరేసరికి రెండు రూపాయలు మాత్రమే అందుతుందని ఆవేదన వ్యక్తం చేయగా కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయించే నిధులు దుర్వినియోగం కాకుండా నేరుగా గ్రామ పంచాయతీలకు కనిధులు ఇస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామ పంచాయతీల అభివృద్ధి చేస్తామని ప్రతి ఒక్క కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు,బిజెపి మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చలమల్ల సీతారాం రెడ్డి, జవ్వాది సత్యనారాయణ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ బిజెపి జిల్లా నాయకులు జానకిరాంరెడ్డి, బిజెపి మండల పార్టీ నాయకులు పెదమాం ప్రసాద్, మజ్జిగపు రాంరెడ్డి, మాతంగి ప్రభాకర్, అనిల్,మహేష్, సతీష్, నరేష్, గౌతమ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ 3వ విడతలో ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం లాంటి మౌలిక సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయని పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలలో ఇది ఒకటని, మౌలిక సదుపాయాలు కల్పించకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని అన్నారు.ప్రభుత్వ ధనం దుర్వినియోగం కావద్దనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ తీసుకోవడంతోపాటు మంచినీటి సదుపాయం, నివాసానికి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి చింతమల్ల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా దాసు, మిద్దె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాపును విజయవంతం చేయాలి

హుజూర్ నగర్, ఆగస్టు 4 (జనంసాక్షి): ఈనెల 8వ తారీఖున జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాపును విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు ఆద్వైన్ సమావేశంలో పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్ నగర్ సిపిఎం పార్టీ కార్యాలయంలో హుజూర్నగర్,రూరల్, గరిడేపల్లి, మేళ్లచెరువు, మఠంపల్లి, చింతలపాలెం మండలాల జిల్లా కమిటీ సభ్యుల, కార్యదర్శుల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి మాట్లాడుతూ పార్టీ అఖిలభారత మహాసభలలో తీసుకున్న క్షేత్రస్థాయి పోరాటాల రూపకల్పన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయాలు తీసుకోబోతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ, ప్రజాసంఘాలు నిరంతరం పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ సమావేశంలో దుగ్గి బ్రహ్మం, వట్టెపు. సైదులు, హుజూర్నగర్, మఠంపల్లి మండల కార్యదర్శులు పోసన బోయిన. హుస్సేన్, మాలోత్ బాలు నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను పాల్గొన్నారు.





## జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో

# బీసీల రిజర్వేషన్లు పెంచాలి

### నిద్ర సంపత్ నాయుడు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సముచిత వాటా దక్కాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఈ నెల 7న గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన అఖిల భారత పదవ జాతీయ ఓబీసీ మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తక్షణమే 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జరిగే అఖిల భారత 10వ జాతీయ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దివ్య, కవిత, నవ్య, అలేఖ్య, సురేష్ నరేష్ సందీప్, నాగరాజు, ప్రకాష్, అనిల్, పరమేష్, రాజశేఖర్,పలువురు బీసీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పెండ్లిపాకల చెరువు నుండి రైతులకు నీటి విడుదల

**కొండమల్లేపల్లి, ఆగస్టు 04 ( జనంసాక్షి):** ఖరీఫ్ సీజన్ లో రైతుల కోసం సోమవారం మండల పరిధిలోని పెండ్లిపాకల చెరువు కింద ఆయకట్టు నుండి నీరు విడుదల చేసిన నీటి పారుదల శాఖ ఈఈ నెహ్రూ. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పెండ్లిపాకల, చింతకుంట్ల, వర్ధమానిగూడెం, అచ్చంపేట పట్టి గ్రామాలకు సంబంధించి సుమారు 1600 ఎకరాలకు సరిపోయే పంట నీరును విడుదల చేశారు. డి7 కాలువ ద్వారా అంగడిపేట నుండి సుమారు 13 కిలోమీటర్ల దూరం నుండి నీరు ప్రవహించి పెండ్లి పాకల చెరువులో కలుస్తుంది అని అన్నారు. నీరు విడుదల చేసిన నాలుగు గ్రామాలతో పాటు పెండ్లిపాకల చెరువు నీరు నుండి గాజీనగర్ రైతులు 500 ఎకరాలు కు సరిపోయే నీటిని మోటార్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పెండ్లిపాకల చెరువు సకాలంలో ఆయకట్టు ద్వారా నీటిని విడుదల చేయడం వల్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఇటీవల సకాలంలో వర్షాలు కురవడంతోనే నీటిని విడుదల చేయడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు విత్తనాలకు, సాగు నీరు, త్రాగునీరుకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. వారివెంట డిఈ రమేష్, ఏఈలు భాస్కర్, సంతోష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాదుగుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బచ్చనబోయిన అనిల్ యాదవ్, పిల్లి నిర్మల్, రైతుల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చివ్వ ఫాస్ట్ ఫుడ్,టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 04 ( జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చివ్వ ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్ ను నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చివ్వ ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని అన్నారు. అనంతరం నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తోపాటు అతిథులను ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్ యజమాని రమావత్ అమర్ సింగ్ అనిత దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్, మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, రావుల వెంకటయ్య, పెద్దిశెట్టి సత్యనారాయణ, ఏటెల్లి రాంబాబు, పంగ లాలయ్య, విజయ్, వెంకటయ్య, తోటపల్లి శ్రీను, వరికుప్పల పాండు, రామావత్ వెంకట్ నాయక్, హ్యాంగోత్ రాము, దస్రు నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో సనాతన ధర్మ పరిరక్షణ రౌండ్ టేబుల్ సమావేశం

## వచ్చే నెల 7న ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సెప్టెంబర్ 7న సూర్యాపేటలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు స్వామిజీలు మౌన స్వామి, సత్యనారాయణ స్వామి, సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి తెలిపారు.జిల్లా కేంద్రంలోని జియో ఆఫీస్ పైన భానుపురి ఉన్నత యోగ సాధన మండలి, సూర్యాపేట దేవాలయాలు, ధార్మిక సంఘాల ఐక్య వేదిక సౌజన్యంతో సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు బీరెల్లి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గత 15 రోజులుగా జరుగుతున్న జీవన యోగ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఈ రౌండ్ టేబుల్ సమావేశం నందు 50 మంది పీఠాధి పతులు పాల్గొంటారని చెప్పారు. సూర్యాపేట పట్టణ ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు,ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వామిజీలు మౌనస్వామి, సత్యనారాయణ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, యోగా గురువులు, సాధకులు తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ బస్‌కు తృటిలో తప్పిన

# పెను ప్రమాదం





**ఆలగడప మలుపు వద్ద తప్పిన ప్రమాదం**

**గ్రామంలో డివైడర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ధర్నా**

**న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన రూరల్ పోలీసులు**

**మిర్యాలగూడ ,ఆగస్టు 4 (జనంసాక్షి)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామం వద్ద పాఠశాల బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పిన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడకు చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు 40 మంది విద్యార్థులను ఎక్కించుకొని గ్రామం నుండి కోదాడ జడ్చర్ల హైవేపైకి వచ్చింది. ఈ క్రమంలో మిర్యాలగూడ నుండి కోదాడ వైపు వేగంతో వస్తున్న ఓ లారీ బస్సును స్వల్పంగా ఢీకొట్టడంతో బస్సు అదుపుతప్పి పక్కకు వెళ్ళింది. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు బస్సు వద్దకు చేరుకొని విద్యార్థులను పరిశీలించారు. ఎవరికి ఏమి కాకపోవడంతో ఊపిరి పీల్చుకొని గతంలో సైతం ఆలగడప గ్రామంలో పలు రోడ్డు ప్రమాదాలు సంభవించిన దాఖలాలు ఉన్నాయని ఆందోళనకు గురై, గ్రామస్తులు ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై లక్ష్మయ్య ప్రమాదానికి సంబంధించిన విషయాలను తెలుసుకొని తక్షణమే పై అధికారులతో మాట్లాడి రోడ్డు డివైడర్లు తోపాటు ఇతర రక్షణ చర్యలను తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో పూసపాటి జనార్ధన్, ఇంద్రపల్లి శేఖర్, అయితగాని సతీష్, పూసపాటి గోపి, పూసపాటి రామకృష్ణ ప్రవీణ్, షేక్ కరీం, ముసిని శ్రీనివాస్, ఇంద్ర పల్లి శ్రీనివాస్, పూసపాటి రవి కుమార్, చిరంజీవి, నిమ్మల గోపి, ముసిని శంకర్, షేక్ అన్వర్, బూర శంకర్, అయితగాని శ్రీకాంత్, వీర్ల అశ్విని, ముత్యాలమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలోని సీతా మొమోరియల్ పాఠశాలలో ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు చింతలపాలెం సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి షీటీమ్స్,డ్రగ్స్,సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళా భృందంతో విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.సందీప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు,బ్యాంక్ ఖాతా ఎటిఎం కార్డు వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు,ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై లి1930లి టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపైలి100లి కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను,మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ థామస్,అధ్యాపక బృందం, కానిస్టేబుల్ కవిరాజు,రవి, చంద్రయ్య,ప్రేమ్ చంద్,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య,చారి, నాగార్జున, కృష్ణ,పాల్గొన్నారు.

### పాఠశాల గ్రంథాలయానికి

## 100 పుస్తకాల బహుకరణ

తుంగతుర్తి ఆగస్టు 4 (జనం సాక్షి) మండల పరిధిలోని వెలుగు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పిల్లల మర్రి పినవీరభద్ర కళాపీఠం అధ్యక్షులు, బృహత్ గ్రంథాలయ నిర్వాహకులు, తెలుగు ఉపాధ్యాయులు శీల అవిలేను 100 పుస్తకాలను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చేత చదివించడం, వారిలో సృజనాత్మకతను వెలికి తీసి, బాల రచయితలుగా తయారు చేయడం లక్ష్యంగా పాఠశాలకు పుస్తకాలు బహుకరించినట్లు తెలిపారు. నేడు యువత టీవీల బారిన పడకుండా తమ విలువైన సమయాన్ని మంచి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించాలని కోరారు . ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది తెలుగు ఉపాధ్యాయులు శీల అవిలేను ను అభినందించారు.





# వేములపల్లి ఏపీఎం గా ఎరుకల జానకి

**వేములపల్లి ఆగస్టు 04 ( జనంసాక్షి):** వేములపల్లి మండల నూతన ఏపిఎంగా ఎరుకల జానకి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా ప్రస్తుతం వేములపల్లి ఏపీఎంగా పనిచేస్తున్న నిజాముద్దీన్ మిర్యాలగూడ కు బదిలీ కావడంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్లగొండ కార్యాలయంలో పనిచేస్తున్న జానకి వేములపల్లి ఏపీఎంగా నియమితులయ్యారు.నూతన ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన జానకి, బదిలీపై వెళుతున్న ఏపీఎం నిజాముద్దీన్ కు మండల మహిళా సమైక్య సిబ్బంది శాలువ కప్పిసన్మానించారు.ఈ కార్యక్రమంలో మండలసమైక్య అధ్యక్షురాలు కొంచెం నాగమణి సీసీలు గోపీనాథ్ ,రమణయ్య సురేందర్ రెడ్డి ఎంఎస్ అకౌంటెంట్ కవిత,ఆపరేటర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**కొండమల్లేపల్లి, ఆగస్టు 04 ( జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ చంద్రమౌళీశ్వర హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా నాయిని మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నీలా లక్ష్మయ్య, కోశాధికారిగా మైల బుచ్చిరెడ్డిలను ఆలయ కమిటీ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులు ఎన్నికైన నాయిని మాధవరెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం, తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని, భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకుంటానని మళ్లీ తనకు అధ్యక్ష ఇచ్చినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నీలా లక్ష్మయ్య మాట్లాడుతూ నిరంతరం దేవాలయంలో అందుబాటులో ఉంటూ దేవాలయంలో పూజా కార్యక్రమాలతో పాటు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. నా వ్యక్తిత్వాన్ని గౌరవించి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సీనియర్ నాయకులు కదారి అంజయ్య యాదవ్, మారం రవీందర్ రెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, చెనగోని శివ గౌడ్, ఉట్కూరి వేమన్ రెడ్డి, దాచేపల్లి నరేందర్, దాచేపల్లి ధనుంజయ, నూతనగంటి ఈశ్వర్, బొడిగె శంకర్ గౌడ్, బూడిద వెంకటయ్య, మల్లేష్, కుంభం యాదగిరి గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి



**మాడ్గులపల్లిఆగస్టు 04 (జనంసాక్షి):** ఆగస్టు ఒకటి నుండి 8 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఐసిడిఎస్ మాడల్ పల్లి సెక్టార్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి అన్నారు. ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు మాడ్గులపల్లి సెక్టార్ లెవెల్ లో సోమవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలింతలతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాగించడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. చిన్నారులకు ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. మురిపాల ప్రాముఖ్యత ప్రాముఖ్యత గురించి పసిబిడ్డల ఆరోగ్యం తదిరా అంశాలపై బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు మరియమ్మ, సుశీల,ఆశ వర్కర్లు,తల్లులు,గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.